జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | గురువారం 23 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 165 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:37 । సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 1:33 । చంద్రాస్తమయం: 1:05 తిథి: శుద్ధ నవమి ఉ. 8:31 వరకు, తదుపరి దశమి నక్షత్రం: విశాఖ రా. 3:35 వరకు, తదుపరి అనురాధ యోగం: శుభం రా. 10:10 వరకు, తదుపరి శుక్లం కరణం: కౌలవ ఉ. 8:31 వరకు, తదుపరి తైతిల రా. 9:14 వరకు, తదుపరి గరజి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఊపందుకోని
# వన మహోత్సవం



- ప్రకృతి వనాలు మాయం.. కనిపించని హరితం
- పచ్చదనం పెంపుపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం
- జిల్లాలో అంతరించిపోతున్న మొక్కలు, చెట్లు
- కేసీఆర్ హయాంలో ఉద్యమంలా హరితహారం
- నేడు మొక్కుబడిగా మొక్కలు నాటే కార్యక్రమం
- గతేడాది కంటే తగ్గిన 'వన మహోత్సవం' లక్ష్యం



బోధన్

కాంగ్రెస్ పాలనలో పచ్చదనంపై పట్టింపు లేకుండా పోయింది. 'హరితహారం'ను వన మహోత్సవంగా పేరు మార్చిన సర్కారు దీన్నో మొక్కుబడి కార్యక్రమంగా మార్చేసింది. పల్లె, పట్టణ ప్రకృతి వనాల నిర్వహణను గాలికొదిలేసిన ప్రభుత్వం.. అవి కనుమరగువుతున్నా కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. వాస్తవానికి రేవంత్ సర్కారు వచ్చాక కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు కోత పెట్టింది. అభివృద్ధి కార్యక్రమాలను అటకెక్కించింది. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలకు మంగళం పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం.. హరితహారం వంటి కార్యక్రమాలపైనా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నది. ఫలితంగా పచ్చదనం అంతరించి పోతున్నది.

**నాడు ఉద్యమంలా హరితహారం..**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా నడిపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చొరవతో, ప్రజల భాగస్వామ్యంతో.. మోడువారిన పల్లెలన్నీ 'హరితహారం'తో చిగురించాయి. దీంతో జిల్లాలోని పల్లెలన్నీ పచ్చదనాన్ని సంతరించుకున్నాయి.

ప్రతి గ్రామంలోనూ పల్లె ప్రకృతి వనాలు ఏర్పడ్డాయి. పట్టణాల్లో ఉండే ఉద్యానవనాల మాదిరిగా మారుమూల పల్లెల్లోనూ ప్రకృతి వనాలు వెలిశాయి. పట్టణాల్లోనూ పట్టణ ప్రకృతి వనాల ఏర్పాటు ముమ్మరంగా సాగింది. ఇవి ఆహ్లాదంతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు చేశాయి. వర్షాలు కురవాలన్నా, భూగోళ ఉష్ణ తాపం తగ్గాలన్నా.. మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం 'హరితహారం' స్ఫూర్తిని ప్రజల్లో రగిలించింది. ఇప్పుడా స్ఫూర్తి ఎక్కడా కనిపించడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'హరితహారం'ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. మొక్కలు పెంచడం దండుగ అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందన్న విమర్శలు వస్తున్నాయి. కొత్తగా మొక్కలు, వనాలను పెంచాల్సింది పోయి, కేసీఆర్ హయాంలో పల్లెలకు, పట్టణాలకు ఎంతో శోభను తీసుకువచ్చిన ప్రకృతి వనాలను నిర్లక్ష్యం చేస్తుండడం విస్మయం కలిగిస్తున్నది.

**ఇది యాదాద్రి ప్లాంటేషన్ దుర్గతి..**

బీఆర్ఎస్ హయాంలో పట్టణాల్లో పట్టణ ప్రకృతి వనాలను ఏర్పాటుచేయగా, ఇప్పుడవి క్రమంగా కనుమరుగవుతున్నాయి. బోధన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా అప్పట్లో పట్టణ ప్రకృతి వనం ఎంతో ఆహ్లాదకరంగా కనిపించేంది. ఇప్పుడక్కడా ఆ వనమే లేకుండా పోయింది. నాడు ప్రతి పట్టణంలోనూ, నగరంలోనూ యాదాద్రి ప్లాంటేషన్‌లను ఏర్పాటు చేశారు.

## మండలంలోనే ఆదర్శ గ్రామంగా క్యాసంపల్లి



- స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ప్రశంసలు
- నర్సరీ, ఇందిరమ్మ ఇళ్లు, ఇంకుడు గుంతలు, పారిశుద్ధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీ
- గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ పనితీరుకు అభినందనలు

## 'నా సరిహద్దు - నీ సరిహద్దు'తో
# ప్రజలకు ఇబ్బందులు



ఇందల్వాయి మండల కేంద్రంలోని హైవే బ్రిడ్జి వద్ద రెండు గ్రామాల సరిహద్దు వివాదం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ఇది మా పరిధి కాదు", "అది వారి పరిధి" అంటూ గ్రామపంచాయతీలు బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేస్తుండగా, టోల్ ప్లాజా యాజమాన్యం కూడా సమస్య పరిష్కారంపై ఆసక్తి చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైవే బ్రిడ్జి పరిసర ప్రాంతంలో రోడ్డు నిర్వహణ, పరిశుభ్రత, డ్రైనేజీ, భద్రత వంటి సమస్యలు నెలకొన్నప్పటికీ వాటిని పరిష్కరించే విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రెండు గ్రామాల మధ్య సమన్వయం లేకపోవడం, టోల్ ప్లాజా యాజమాన్యం స్పందించకపోవడం వల్ల ప్రజల సమస్యలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వెంటనే సంబంధిత శాఖల అధికారులు స్థలాన్ని పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ఇందల్వాయిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..
# మోదీ దిష్టిబొమ్మ దహనం



లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ, అక్రమ అరెస్టులకు నిరసనగా ఇందల్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల కిషన్ నాయకత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు అన్యాయం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

## ఇందల్వాయిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..

# మోదీ దిష్టిబొమ్మ దహనం





**( ప్రజా జ్యోతి) ఇందల్వాయి, జూలై 22:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ, అక్రమ అరెస్టులకు నిరసనగా ఇందల్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల కిషన్ నాయకత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు అన్యాయం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్ మోతిలాల్ నాయక్. ఇందల్వాయి సర్పంచ్ గంగారం. ఎల్ఐసి గంగాధర్ కరుణాకర్. అరపల్లి దశరథ్. బాబురావు నాయక్. బాలకృష్ణ. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు "బీజేపీ డౌన్ డౌన్", "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి", "విద్యార్థులకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, రాజకీయ కక్షసాధింపు చర్యలను మానుకోవాలని వారు కోరారు. నల్లవెల్లి వెంకటరెడ్డి ఎల్ఐసి గంగాధర్, కరుణాకర్ లోకానికి గంగారం బద్దం రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## 'నా సరిహద్దు - నీ సరిహద్దు'తో

# ప్రజలకు ఇబ్బందులు




ఇందల్వాయి తిరుమన్ పల్లి గంగారం తండా మధ్యల నలిగిపోతున్న ప్రజలు

ఇందల్వాయి హైవే బ్రిడ్జి వద్ద సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జులై. 22** ఇందల్వాయి మండల కేంద్రంలోని హైవే బ్రిడ్జి వద్ద రెండు గ్రామాల సరిహద్దు వివాదం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ఇది మా పరిధి కాదు", "అది వారి పరిధి" అంటూ గ్రామపంచాయతీలు బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేస్తుండగా, టోల్ ప్లాజా యాజమాన్యం కూడా సమస్య పరిష్కారంపై ఆసక్తి చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైవే బ్రిడ్జి పరిసర ప్రాంతంలో రోడ్డు నిర్వహణ, పరిశుభ్రత, డ్రైనేజీ, భద్రత వంటి సమస్యలు నెలకొన్నప్పటికీ వాటిని పరిష్కరించే విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రెండు గ్రామాల మధ్య సమన్వయం లేకపోవడం, టోల్ ప్లాజా యాజమాన్యం స్పందించకపోవడం వల్ల ప్రజల సమస్యలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వెంటనే సంబంధిత శాఖల అధికారులు స్థలాన్ని పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## వానలోనే సీసీ రోడ్డు పనులు..!

బరంగెడిగిలో కాంట్రాక్టర్ తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

రూ.1.70 కోట్ల పనుల్లో నాణ్యతపై సందేహాలు

అధికారుల జోక్యం కోరుతున్న ప్రజలు



**బీర్కూర్, ప్రజాజ్యోతి జూలై 22:** బీర్కూర్ మండలం బరంగెడిగి గ్రామంలో రూ.1.70 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు వివాదానికి దారితీశాయి. వర్షం కురుస్తున్న సమయంలోనే కాంక్రీట్ పనులు చేపట్టడంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మంజూరు చేసిన ఈ పనులకు గతంలో భూమిపూజ నిర్వహించినప్పటికీ నెలల తరబడి పనులు ప్రారంభం కాలేదు. అయితే ఇప్పుడు వర్షాకాలంలో హడావుడిగా పనులు చేపట్టడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షంలో కాంక్రీట్ వేయడం వల్ల రోడ్డు నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని, ప్రజాధనం వృథా కాకుండా అధికారులు వెంటనే పనులను పరిశీలించాలని వారు కోరుతున్నారు. వర్షం తగ్గిన తర్వాత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, ఉపసర్పంచ్ ప్రవీణ్ దేశాయ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి గురునాథ్‌తో పాటు పలువురు గ్రామస్తులు నిర్మాణ పనులను పరిశీలించి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పనుల నాణ్యతపై విచారణ జరిపి అవసరమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు అత్యాధునిక విద్యా సౌకర్యాలే లక్ష్యం...

ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**ప్రజా జ్యోతి బోధన్ జులై 22..** బోధన్ పట్టణంలోని బెల్లాల్ ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను అధికారులతో కలిసి బుధవారం ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశమై స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతిపాదిత పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, కుల మతాలకు అతీతంగా చదివే విద్యార్థులకు వసతి, ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, క్రీడా సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలను సమావేశంలో అధికారులు సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలను పారదర్శకంగా పూర్తి చేసి, త్వరలోనే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి వస్తే ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు లభించి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విశేష ప్రయోజనం చేకూరుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ విజయకుమారి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దాము, మాజీ అధ్యక్షులు పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధనలో రేపటితో ముగియనున్న సంతత ధారాభిషేకం...



**ప్రజా జ్యోతి బోధన్ జులై 22..** బోధన్ పట్టణంలోని బ్రాహ్మణగల్లిలోని శ్రీ దక్షిణముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ప్రారంభమై 72 గంటల అఖండ రుద్రాభిషేక మహోత్సవం గురువారం ముగియనుంది. ఇట్టి ముగింపు కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావాలని గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగాధర పట్వారి, కార్యదర్శి బీర్పూర్ శంకర్, కోశాధికారి శ్రీనివాస్ కమిటీ సభ్యులు బ్రాహ్మణ సేవా సమాజ్ అధ్యక్షులు ప్రవీణ్ మహారాజ్, ఉమానంద్ వైద్య వినోద్ పట్వారి, 15వ వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి కోరారు. సమృద్ధిగా వర్షాలు కురియాలనేటువంటి సంకల్పం చేత ఈ పూజా కార్యక్రమాన్ని ఈ మహాభిషేకాన్ని నిర్వహించినట్టుగా వారు తెలియజేశారు. కావున భక్తులందరూ కూడా రేపు 10 గంటలకు స్వామివారి మహాభిషేకం తదనంతరం ప్రసాద వితరణ ఉంటుందన్నారు. కనుక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## తిరుమల శ్రీవారి పరకామణి సేవలో ఇస్రోజీవాడి గ్రామస్తుల సేవాభాగ్యం

శ్రీ వెంకటేశ్వర స్వామివారి హుండీ లెక్కింపులో పాల్గొన్న అనిల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వెంకటేశ్వరరావు

గ్రామానికి గర్వకారణంగా నిలిచిన సేవ



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 22 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన అనిల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వెంకటేశ్వరరావు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో అత్యంత పవిత్రమైన, అరుదైన పరకామణి సేవలో పాల్గొని సేవాభాగ్యం పొందారు. దేశ నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు ఈ సేవలో పాల్గొనే అవకాశం కోసం ఎదురుచూస్తుంటారు. అలాంటి విశిష్ట సేవకు ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ముగ్గురు ఎంపిక కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. పరకామణి సేవలో భాగంగా భక్తులు శ్రీవారికి సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ అధికారులు నిర్దేశించిన నిబంధనల ప్రకారం అత్యంత పారదర్శకంగా, భక్తి, శ్రద్ధ, క్రమశిక్షణతో లెక్కించే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సేవను భక్తులు అత్యంత పవిత్రమైన కైంకర్యంగా భావిస్తారు. శ్రీవారి సన్నిధిలో సేవ చేయడం అనేది జీవితంలో లభించే అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిగా భావించబడుతుంది. ఈ సందర్భంగా సేవలో పాల్గొన్న అనిల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో పరకామణి సేవ చేసే అవకాశం లభించడం తమ పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. స్వామివారి సేవలో పాల్గొన్న ప్రతి క్షణం జీవితాంతం మరచిపోలేని అనుభూతిగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ సేవ ద్వారా తమకు ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు సేవాభావం మరింత పెరిగిందని అన్నారు. ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ముగ్గురు ఒకేసారి ఈ పవిత్ర సేవలో పాల్గొనడం గ్రామానికి గర్వకారణమని గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల తరఫున వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో వారు మరిన్ని ఆధ్యాత్మిక సేవల్లో పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక సేవలు వ్యక్తిలో సేవా తత్వాన్ని, క్రమశిక్షణను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత ఎక్కువ సంఖ్యలో ఇటువంటి పవిత్ర సేవల్లో పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలందరూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు అందరికీ లభించాలని, జిల్లా, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఇస్రోజీవాడి గ్రామం నుంచి పరకామణి సేవలో పాల్గొన్న ఈ ముగ్గురిని గ్రామస్థులు, బంధుమిత్రులు, భక్తులు ఘనంగా అభినందిస్తూ వారి సేవాభావాన్ని కొనియాడారు.

# మండలంలోనే ఆదర్శ గ్రామంగా క్యాసంపల్లి




**స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ప్రశంసలు**

**నర్సరీ, ఇందిరమ్మ ఇళ్లు, ఇంకుడు గుంతలు, పారిశుధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీ**

**గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ పనితీరుకు అభినందనలు**




**కామారెడ్డి ప్రతినిధి, జూలై 22 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని నర్సరీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఇంకుడు గుంతలు, పారిశుధ్య చర్యలు, పచ్చదనం, గ్రామ వాతావరణాన్ని స్వయంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ముందుగా గ్రామ నర్సరీని సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ మొక్కల పెంపకం, నిర్వహణ, సంరక్షణ విధానాలను పరిశీలించారు. మొక్కలను ఆరోగ్యంగా పెంచేందుకు చేపడుతున్న చర్యలను అభినందిస్తూ, ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో గ్రామ పంచాయతీల పాత్ర ఎంతో కీలకమని, పచ్చదనాన్ని మరింత పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని, పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించిన ఆయన, వర్షపు నీటి సంరక్షణకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భూగర్భ జలాల పెంపుదలకు ప్రతి ఇంటి వద్ద, ప్రభుత్వ భవనాల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. గ్రామాల్లో నీటి సంరక్షణపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలువలు, తాగునీటి వసతులు, పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, క్యాసంపల్లి గ్రామం పరిశుభ్రత విషయంలో ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. గ్రామ పరిసరాలు అత్యంత శు భ్రంగా ఉండటం, అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగడం సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "కామారెడ్డి మండలంలోనే క్యాసంపల్లి గ్రామం అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తోంది. గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ సమన్వయంతో పనిచేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ కృషి అభినందనీయం" అని స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో పరిశుభ్రత, పచ్చదనం, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, అన్ని వసతులు కలిగిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు గ్రామస్థులు పూర్తి సహకారం అందిస్తున్నారని, ఇదే ఉత్సాహంతో ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో స్పెషల్ ఆఫీసర్ గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో పచ్చదనానికి శ్రీకారం చుట్టిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్






**ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలి -- చైర్‌పర్సన్ పిలుపు**

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 22 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణే భావితరాలకు అందించే గొప్ప కానుక అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియం ప్రాంగణంలో మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వనమహో త్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మొక్కల సంరక్షణపై ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "మొక్కలు మానవాళి మనుగడకు ప్రతిరూపాలు. మొక్కలను రక్షించినప్పుడే భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలం. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని చెట్టుగా పెంచే బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వం చేపడుతున్న హరితహారం, వనమహోత్సవం వంటి కార్యక్రమాలను ప్రజలందరూ విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి స్వామి మాట్లాడుతూ, పచ్చదనం పెరిగితేనే కాలుష్యం తగ్గి ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుందని అన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో, విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ పర్వతాలు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా మొక్కల పెంపకానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే హరిత లక్ష్యాలను సాధించగలమన్నారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంత్ రావు, టీపీఓ వినీత్, ఏఈ వేణు, కౌన్సిలర్లు మహేష్, రామ్మోహన్, అన్వర్, భూపతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు. పచ్చని తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.

# కామారెడ్డి జిల్లా ఎస్‌జిఎఫ్ నూతన కార్యదర్శిగా డి. హనుమంత్ రెడ్డి ఎన్నిక

**జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహణ**

**పాఠశాల క్రీడల అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని పిలుపు**

**గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం**

**రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లా ఖ్యాతిని మరింత పెంచడమే లక్ష్యం**





**కామారెడ్డి ప్రతినిధి, జూలై 22 (ప్రజాజ్యోతి):** జిల్లాలో పాఠశాల క్రీడల అభివృద్ధి, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మరింత చురుకైన పాత్ర పోషించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని యోగ భవన్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గురుకుల, మోడల్ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) మల్లికార్జున్ అధ్యక్షత వహించి సమావేశాన్ని ప్రారంభించారు. ముందుగా గత ఏడాది నిర్వహించిన జిల్లా, మండల, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల నివేదికను పరిశీలించి, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో క్రీడలకు మరింత ప్రాధాన్యం కల్పించడం, ప్రతి పాఠశాలలో క్రీడా మౌలిక వసతులను మెరుగుపరచడం, విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించడం వంటి అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నూతన కార్యదర్శిగా డి. హనుమంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నరసింహారెడ్డి, జి. లక్ష్మణ్, నగేష్, శ్రీమతి శైలజ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను సభలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఘనంగా అభినందించి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓ మల్లికార్జున్ మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా విద్యార్థులు మరింత ప్రతిభ కనబరిచేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూతన కార్యదర్శిగా ఎన్నికైన డి. హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో క్రీడా కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తామని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అత్యధిక మంది క్రీడాకారులు ఎంపికయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పాఠశాల క్రీడలను బలోపేతం చేయడంలో ఎస్ జి ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. క్రీడా మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రి అందుబాటులోకి తేవడం, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహించడం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి (డి వై ఎస్ ఓ) రంగ వెంకటేశ్వర్ గౌడ్, డి సి ఈ బి కార్యదర్శి నీలం లింగం, మాజీ జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి హీరాలాల్, పెటా రాష్ట్ర అధ్యక్షుడు నోముల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణాల భాస్కర్, టిజి పి ఈ టి ఏ అధ్యక్షుడు స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, క్రీడా సంఘాల ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం ముగింపులో నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో పాఠశాల క్రీడలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని తీర్మానించారు. సమావేశం అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

# పోలవరం కోసం క్రెడిట్ వార్

**ఏలూరు :** పోలవరం క్రెడిట్ తమదే అని అంటోంది ఏపీ కమలదళం. కేంద్రం ఇచ్చిన నిధులతోనే పోలవరం వంటి భారీ ప్రాజెక్ట్ పూర్తి అవుతోందని గట్టిగా చెప్పుకుంటోంది. పోలవరానికి ఉదారంగా కేంద్రం ఇచ్చిన ఆర్థిక చేయూత గొప్పదని ఏపీ బీజేపీ నేతలు చెబుతున్నారు. తాజాగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కేంద్ర మంత్రి సహా ఎమ్మెల్యేలు కీలక నేతలు పోలవరం సందర్శన కార్యక్రమం చేపట్టారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అండతోనే పోలవరం ప్రాజెక్ట్ కల నిజం అయింది అని బీజేపీ నేతలు అంటున్నారు.అయితే పోలవరం ప్రాజెక్ట్ వ్యవహారం ఈనాటిది కాదు. 2004లో అప్పటి ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ ని సాకారం చేయడానికి కృషి చేశారు. అనేక అనుమతులను ఆయన అయిదేళ్ళ ముఖ్యమంత్రిత్వంలోనే సాధించారు. రెండవ టెర్మ్ 2009లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే వైఎస్సార్ మరణించారు. ఆయన ఆలోచన మేరకు అయితే 2014లోగా పోలవరం పూర్తి చేస్తే ఏపీ విడిపోయినా సాగు తాగు నీటికి ఇబ్బంది రాదని అని అంటారు. అయితే అది అలా జరగలేదు. ఈలోగా 2014లో విడిపోవడమే ముందు జరిగింది. అయితే దానికంటే ముందు కేంద్రంలో యూపీయే ప్రభుత్వం పోలవరం ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తిస్తూ విభజన చట్టంలో పెట్టడమే ఏపీకి అతి పెద్ద వరం అయింది. ఇక బీజేపీ 2014 నుంచి అధికారంలో ఉంది. పోలవరం 2027 నాటికి పూర్తి అవుతుంది అనుకున్నా బీజేపీ పెద్దలకు పూర్తి చేయడానికి 13 ఏళ్ళు పట్టిందా అన్న చర్చ కూడా జనంలో నుంచి వస్తోంది.పోలవరం అడుగులు తగ్గింపు పోలవరం ప్రాజెక్టు గరిష్ట ఎత్తును 45.72 మీటర్లు అంటే 150 అడుగులుగా నిర్మించాలన్నది వాస్తవ అంచనాగా ఉంది. అయితే తొలిదశలో 41.15 మీటర్లకు అంటే 135 అడుగులు కుదించారని విపక్షాలు నుంచి విమర్శలు ఉన్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ ఇచ్చిన స్పష్టత ప్రకారం పోలవరం ప్రాజెక్టు అసలు ఎత్తు 45.72 మీటర్లుగానే ఉంటుందని అంటున్నారు. అయితే 2027 నాటికి మాత్రం 41.15 మీటర్ల ఎత్తున నిర్మించి పూర్తి చేస్తున్నారా లేదా 45.72 మీటర్ల దాకా వాస్తవ ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తున్నారా అన్నది చూడాల్సి ఉందని అంటున్నారు.

